జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం



## నిజామాబాద్

ఆదివారం 2 జూన్ 2024 పేజీలు 8

జనగామ, మే 31: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా బడిబాట కార్య క్రమం నిర్వహించడానికి విద్యాశాఖ సిద్ధమైంది. ఈ మేరకు మార్గదర్శకాలను జారీచేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు గాను 'బడిబాట' నిర్వహించడానికి ఉన్నతాధికారులు ఏర్పాట్లను చేశారు. జూన్ 3 నుంచి 19 వరకు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.2024-25 విద్యా సంవత్సర ప్రారంభ నేపథ్యంలో బడిబాటకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో కార్యాచరణ రూపొందిస్తారు. గ్రామాల్లో సభ నిర్వహించి బడిబాట ప్రాధాన్యతను తెలియజేస్తారు. అనంతరం షెడ్యూల్ ప్రకారం బడిబాట నిర్వహిస్తారు. జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు బడిబాట తొలి విడతగా నిర్వహిస్తారు.

మిగతా 2లో...

- జూన్ 3 నుంచి 19 వరకు జిల్లాలో 'బడిబాట'
- రెండు విడతలుగా కొనసాగనున్న కార్యక్రమం
- పల్లెల్లో పర్యటించనున్న ఉపాధ్యాయులు
- బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు కృషి
- తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు
- ప్రణాళిక సిద్ధం చేసిన విద్యాశాఖ
- స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం





# సార్లొస్తాండ్లు!

# తెలంగాణలో నువ్వా నేనా!

### కాంగ్రెస-బీజేపీ మధ్య పోటాపోటీ.. అయినా, బీజేపీదే పైచేయి

### బీఆర్ఎసకు ఒక్క సీటూ రాకపోవచ్చు.. ఎగ్జిట్ పోల్స్ అంచనా

**హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నువ్వా నేనా అంటూ పోటీ పడ్డాయా!? ఫలితాల్లోనూ ఆ రెండూ ఢీకొంటున్నాయా!? రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికిని కోల్పోనుందా!? ఈ ప్రశ్నలకు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు 'ఔను' అనే అంటున్నాయి. శనివారం సాయంత్రం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థల అంచనా ప్రకారం.. కాంగ్రెస్, బీజేపీ సమాన సీట్లను సాధించనున్నాయి. మరికొన్ని సంస్థలు అయితే.. కాంగ్రెస్ కంటే బీజేపీయే పైచేయి సాధిస్తుందని అంచనా వేస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఆరా సర్వే సంస్థ, ఏబీపీ-సీ ఓటర్, పీపుల్స్ పల్స్ సంస్థలు రెండు పార్టీలు దాదాపు సమాన సంఖ్యలో సీట్లు గెలుచుకుంటాయని పేర్కొన్నాయి. కాంగ్రెస్ కచ్చితంగా విజయం సాధించనున్న స్థానాల్లో వరంగల్, పెద్దపల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, నాగర్ కర్నూలు, భువనగిరి ఉన్నాయని అనేక సంస్థలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ గెలుపొందనున్న అన్ని స్థానాల్లోనూ బీజేపీ రెండో స్థానంలో, బీఆర్ఎస్ మూడో స్థానంలో ఉండనున్నాయి. ఇండియా టుడే, న్యూస్-18, జన్ కీ బాత్, ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ సంస్థలు మాత్రం బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్లేషించాయి. గత ఎన్నికల్లో 4 స్థానాల్లో బీజేపీ గెలిచింది. వీటిలో ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్ ఉన్నాయి. వీటిని



నిలబెట్టుకోవడంతోపాటు చేవెళ్ల, మల్కాజిగిరి, జహీరాబాద్ స్థానాల్లోనూ విజయం సాధించే అవకాశాలున్నాయని ఈ సంస్థలు పేర్కొన్నాయి. అన్ని సంస్థల కంటే భిన్నంగా బీజేపీ 11-12 స్థానాలను కైవసం చేసుకుంటుందని ఇండియా టుడే - మై యాక్సిస్ సంస్థ తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 43 శాతం ఓట్లను సాధిస్తుందని అంచనా వేసింది. బీజేపీ 7-10 స్థానాలను కైవసం చేసుకుంటుందని సీఎన్ఎన్ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని మూటగట్టుకోనుందని దాదాపు అన్ని సర్వే సంస్థలు అంచనా వేశాయి. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఆ పార్టీ ఓటమి పాలవ్వనుందని దాదాపు అన్ని సంస్థలు తేల్చి చెప్పాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా 9 స్థానాలు సాధించిన గులాబీ పార్టీ.. ఈసారి అన్నిచోట్ల మూడో స్థానానికి పరిమితం కానుందని వివరించాయి. ఒక్క సీఎన్ఎన్ మాత్రమే బీఆర్ఎస్ 2-5 స్థానాలు సాధించే అవకాశముందని పేర్కొంది.

# ముఖ్యమంత్రి సోదరున్ని కలిసిన సిరికొండ కాంగ్రెస్ నాయకులు



సిరికొండ, జూన్ 01 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కొండల్ రెడ్డి మరియు వేం నరేందర్ రెడ్డి లను శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మోతె నవీన్ రెడ్డి, ఆవుల సతీష్, ఎల్లుల్ల సంతోష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... సిరికొండ మండలం మారుమూల మండలం అని, గతంలో 9 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ రూరల్ ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపొందినప్పటికీ, తను సొంత మండల వాసి అయిన మండలం అభివృద్ధికి నోచుకోలేదని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిజామాబాద్ రూరల్ లో గల సిరికొండ మండలానికి అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు అయ్యేటట్లుగా కృషి చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన కొండల్ రెడ్డి తప్పకుండా విషయాన్ని తెలియపరుస్తాను అని తెలిపారు.

## జల్లాపల్లి ఫారం పుట్టిన గ్రామా అభివృద్ధికి పేదలకు నిరుపేదలకు

# నాకు తోచిన కాడికి ఆర్థిక సహాయం అందజేస్తాను



కోటగిరి, జూన్ 1, ప్రజా జ్యోతి.: కోటగిరి, పోతంగల్ మండలంలోని జల్లా పల్లి ఫారం గ్రామంలో పుట్టినరోజు గ్రామంలో చిన్నతనంలో చాలా కష్టపడ్డాను గ్రామంలో టిడిపి ఐ యాం లో గ్రామ అధ్యక్షుడిగా పని చేశానని ఆయన వివరించారు 1986లో కాంగ్రెస్ పార్టీలో వచ్చి మండల కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యానని ఆయన అన్నారు గ్రామంలో రేషన్ డీలర్ కూడా నిర్వహించాలని, 1996 నుండి 2002 వరకు కాంగ్రెస్ పార్టీలో బోధన్ బాన్సువాడ కోటగిరి కాంగ్రెస్ పార్టీలో ఇప్పటివరకు పనిచేస్తున్నానని ఆయన వివరించారు ఇప్పటివరకు గ్రామంలో కొన్ని సమస్యలను పాఠశాలలో విద్యార్థులకు 200 ప్లేట్లను పంపిణీ తెలుగు మీడియం ఉర్దూ మీడియం స్కూళ్లలో పంపిణీ చేసి మధ్యాహ్న భోజన పథకానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం ఇచ్చి ప్రతినెల ఏజెన్సీ వారికి జీతాలు చెల్లిస్తున్నానన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక గ్రామంలో పేద ప్రజలకు లబ్ధి కలిగించే పథకాలు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బాన్స్వాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగుల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు గ్రామంలో ఉన్న చిన్న అవసరమైన పనులకు సొంతగా ఖర్చు చేస్తానన్నారు గ్రామంలో జల్లా పల్లి ఆబాది గ్రామంలో పేద కుటుంబంలో మరణించిన వారికి మొన్నటి ఈదురు గాలులతో రేకులు షెడ్యూల్ లేచిపోయిన వారికి పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు గ్రామంలో ఇలాంటి సహాయ సహకారాలు ఎన్నో అందిస్తానని ఆయన అన్నారు ప్రభుత్వం తరఫున ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ పథకాలను పేదలకు అందించే పథకాలు మాస్వాద నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ఏనుగు

# సార్లొస్తాండ్లు

## జూన్ 3 నుంచి 19 వరకు జిల్లాలో 'బడిబాట'

2024-25 విద్యా సంవత్సర ప్రారంభ నేపథ్యంలో బడిబాటకు రూపకల్పన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో కార్యాచరణ రూపొందిస్తారు. గ్రామాల్లో సభ నిర్వహించి బడిబాట ప్రాధాన్యతను తెలియజేస్తారు. అనంతరం షెడ్యూల్ ప్రకారం బడిబాట నిర్వహిస్తారు. జూన్ 3 నుంచి 11వ తేదీ వరకు బడిబాట తొలి విడతగా నిర్వహిస్తారు. ఈ రోజుల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఇంటింటికీ తిరిగి బడీడు పిల్లలను గుర్తిస్తారు. తరువాత 12 నుంచి 19 వరకు రోజుకో కార్యక్రమం చొప్పున ప్రణాళిక సిద్ధం చేశారు.జూన్ 3న గ్రామంలోని పలు యువజన సంఘా లు, మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తా రు. బడీడు పిల్లలను గుర్తిస్తారు. స్వయం సహాయక సంఘాలు, ప్రధానోపా?ధ్యాయులు, ఉపాధ్యాయులతో బడిబాట చైతన్య ర్యాలీ నిర్వహిస్తారు.4న ఇంటింటికీ తిరిగి బడీడు పిల్లల పేర్లను నమోదు చేసుకుంటారు. వారి జాబితాను తయారు చేసి సంబంధిత రిజిస్టరులో పొందుపరుస్తారు.5 నుంచి 10 వరకు ఇంటింటికీ తిరిగి బడీడు పిల్లలను ఎన్‌రోల్ చేయడం, అంగన్‌వాడీ కేంద్రాల కు వెళ్లి విద్యార్థులను బడిలో చేర్పించేలా తల్లిదం డ్రులతో మాట్లాడడం, వారికి విద్యపై అవగాహ న కల్పిస్తారు. బడి మానేసిన పిల్లలను, మానసిక వికలాంగ విద్యార్థులను గుర్తిస్తారు. 11న ఊరూరా గ్రామసభలు నిర్వహిస్తా రు. జూన్ 5 నుంచి 10 వరకు గుర్తించిన పిల్ల ల జాబితాపై సమీక్ష చేస్తారు. ఆయా పాఠశా లల్లో నెలకొన్న సమస్యలపై చర్చిస్తారు.12న ఇప్పటి వరకు బడిబాట జరిగిన తీరుపై చర్చిస్తారు. పాఠశాలను తోరణాలతో తీర్చిదిద్ది పండుగ వాతావరణం కల్పిస్తారు. బడిబాట ప్రాముఖ్యతపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తారు. కరపత్రాలు పంపిణీ చేస్తారు. తల్లిదండ్రులతో సమావేశమై 'అమ్మ ఆదర్శ పాఠశాల'లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారు.13న ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహ న కల్పిస్తారు. లిప్ (లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం) దే నిర్వహించి విద్యార్థుల సామర్థ్య స్థాయి లను వివరిస్తారు. ఆయా తరగతులకు అనుగుణంగా వాల్ పోస్టర్లు రూపొందిస్తారు.14న విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేయాలి. నూతనంగా చేరిన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలి. పాఠశాల స్థాయిలో పిల్లల కమిటీలు, క్లబ్బులు ఏర్పాటు చేస్తారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలసభ నిర్వహిస్తారు.15న ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులను, బడి బయట ఉన్న పిల్లలను గుర్తిస్తారు. వారి వివరాలు నమోదు చేసి పాఠశాలల్లో చేర్పిస్తారు.

# పాఠశాలలో పనులను పరిశీలించిన ఎంపీడీవో



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 01 : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తును అందించే పాఠశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. రెంజల్ మండలంలోని దుపల్లి, కూనేపల్లి, బాగేపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జరుగుతున్న వాటిని మండల అభివృద్ధి అధికారి పరిశీలించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, విద్యుత్ ,త్రాగునీటి ఇతర రిపేర్లను సంబంధించిన పనులను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పాఠశాలలు ప్రారంభం కాకముందే పూర్తిస్థాయిలో పనులను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్, పాఠశాల కమిటీ నిర్వాకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు



రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 01 : రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో తో పాటు గ్రామ శివారులో గల హనుమాన్ ఆలయాలలో శనివారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడు శక్తికి, అసమానమైన భక్తికి, నిస్వార్థ సేవకు ప్రతీక, శ్రీరాముడికి గొప్ప భక్తుడిగా, భక్తులకు ఆదర్శప్రాయకుడిగా, ఆదర్శమూర్తిగా అనుగ్రహాన్ని అందిస్తూ భక్తులను ఎల్లవేళలా కాపాడుతాడని ఉదయం నుండి ఆలయాలలో అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించి, నైవేద్యాలను సమర్పించి, హనుమాన్ నామస్మరణంతో మారుమోగాయి, ఘనంగా నిర్వహించారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలపై విచారణ

హైదరాబాద్,జూన్1: ల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ విచారణ చేపట్టింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించి.. అధికారులతో జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి సమావేశమయ్యారు. థర్మల్ పవర్ ప్లాంట్‌లోకి మీడియాను అధికారులు అనుమతించలేదు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి టెండర్లు ఎందుకు పిలవలేదో విచారణ జరిపామని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విచారణ కమిటీ చీఫ్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం టెండర్లు ప్రకటించకుండా బీహెచ్ఈఎల్‌కు కేటాయించడంపై విచారణ చేశామన్నారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లపై కూడా విచారణ జరుగుతుందన్నారు. భద్రాద్రి, యాదాద్రి, పీపీఏల వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వెనక భాగస్వాములైన వారందరికీ నోటీసులు ఇచ్చామన్నారు. ప్రజల అభిప్రాయాలను తీసుకునేందుకు నోటీసులు ఇచ్చామన్నారు.